క్లుప్తంగా

16న జాతీయ లోక్ అదాలత్



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కాశీ విశ్వనాథ ఆచారి

గుత్తి: ఈ నెల 9న జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను ఈ నెల 16వ తేదీకి మార్చినట్లు సీనియర్ సివిల్ జడ్జి కాశీ విశ్వనాథ ఆచారి తెలిపారు. పట్టణంలోని ఏడీజే కోర్టులో బుధవారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై న్యాయవాదులు, పోలీసు, రెవెన్యూ, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జేఎఫ్‌సీఎం దీప్తి, సీనియర్ న్యాయవాదులు వెంకటరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చలపతి, మనోహర్‌బాబు , సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్‌ఐ నబీరసూల్ పాల్గొన్నారు.

ఏఓకు ఘన వీడ్కోలు

గుంతకల్లు: స్థానిక జీఆర్‌పీ ఎస్పీ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఓ) బి.శ్రీనివాస్‌రావుకు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. శ్రీనివాస్‌రావును బాపట్ల ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. జీఆర్‌పీ ఎస్పీ కే.చౌడేశ్వరీ హాజరై ఆయన శాలువా, పూలమాలతో సత్కారించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఏఓగా ఆయన చేసిన సేవలను ఎస్పీ కొనియాడరు. ఇది ఇలా ఉండంగా కర్నూలు ఎస్పీ కార్యాలయం వచ్చిన ఏఓ కే.సురేష్‌బాబుకు సిబ్బంది స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీఐ నగేష్‌బాబు, క్రైమ్ బ్రాంచ్ సీఐ సాయినాథ్, ఆర్ఓ రామాంజినేయులు, ఏఆర్ ఎస్‌ఐ బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కనకదాస విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: పట్టణంలోని బీరప్పగుడి సర్కిల్ వద్ద కురుబ సంఘం ఆధ్వర్యంలో కనకదాస విగ్రహ ఏర్పాటు కోసం బుధవారం స్థానిక ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి, కురుబ సంఘం పెద్దలు భూమిపూజ చేశారు. మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామలింగప్ప, కురుబ సంఘం అధ్యక్షుడు సోమశేఖర్, సంఘం పెద్దలు పూజారి బసప్ప, పూజారి లింగన్న, జెడ్పీటీసీ కదిరప్ప, కౌన్సిలర్ కె.లింగన్న, సీపీఐ రాష్ట్ర నేత జగదీష్, కుల సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు.

తైక్వాండో విజేతల విజయోత్సవ ర్యాలీ



తైక్వాండో విజేతలను సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి: ఇటీవల పాండిచ్చేరిలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో ఖేల్ ఇండియా ఉమెన్స్ తైక్వాండో -2024 లీగ్(జాతీయ స్థాయి)లో గుత్తికి చెందిన విద్యార్థులు పూజిత గోల్డ్ మెడల్, సానియా సిల్వర్ మెడల్, కరిష్మా బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈసందర్భంగా బుధవారం ఆయా పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు విజేతలతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. తైక్వాండో మాస్టర్ సాయి తేజతో పాటు మెడల్స్ సాధించిన పూజిత, సానియా, కరిష్మాను సీఐ వెంకటరామిరెడ్డి, సీఎస్‌ఐ ఆర్డీ ఎంబీఏ కాలేజీ కరస్పాండెంట్ రస్సెల్ కిరణ్, సాయిడిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, కెప్టెన్ పాఠశాల కరస్పాండెంట్ చైతన్య, మహర్షి దయానంద గురుకుల పాఠశాల కరస్పాండెంట్ విద్యాధర్, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయ భాస్కర్ తదితరులు సన్మానించి, అభినందించారు.

తబ్జూలలో విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దపప్పూరు: జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం ఆయన తబ్జూల గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, వైస్ ఎంపీపీ పప్పుక కళావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, స్థానిక నేతలు నాగిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు 'ఇన్‌పుట్' సంతోషం

- ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతుల ఖాతాల్లోకి పరిహారం
- మాటను నిలబెట్టుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



పుట్లూరులో గతేడాది ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావం వల్ల ఎండిపోయిన జొన్నపైరు(ఫైల్)

పుట్లూరు: గత ఖరీఫ్‌లో వర్షాభావంతో పంట నష్టపోయిన రైతుల్లో సంతోషం వెల్లివిరిసింది. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేశారు. వివరాల్లో కెళితే..గత ప్రభుత్వాల్లో పంటలను సాగు చేసి నష్టపోతే పరిహారం అందాలంటే రైతులు కళ్లకు కాయలు కాసేలా ఎదురు చూడాల్సిన దుస్థితి ఉండేది. అప్పట్లో పరిహారం ఇచ్చిన అరకొరగ ఇవ్వడం, అర్హులైన రైతులకు మొండిచెయ్యి చూపేవారు. కానీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యవసాయ సిబ్బంది ద్వారా పంట సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతే రైతన్నలకు సత్వర ఉపశమనం కల్గిస్తూ అదే సీజన్ ముగిసేలోగా నష్టపరిహారాన్ని అందిస్తున్నారు.

రూ.20.54 కోట్ల పరిహారం

శింగనమల నియోజకవర్గంలో గతేడాది ఖరీఫ్‌లో వేరుశనగ, పత్తి, జొన్న, మొక్కజొన్న, కంది తదితర పంటలు దాదాపు 14600 ఎకరాల్లో సాగు చేశారు. తీవ్రవర్షాభావంతో పంట నష్టం వాటిల్లింది. ఈమేరకు అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీంతో ప్రభుత్వం 14,933 మంది రైతులకు రూ.20.54 కోట్ల పరిహారం అందించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఖాతాలకు డబ్బు విడుదల చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శింగనమల నియోజకవర్గంలో ఇన్‌పుట్ సబ్సిడీ వివరాలు..

మండలం పేరు	రైతుల సంఖ్య	పంటనష్టం విస్తీర్ణం (హెక్టార్లలో)	ఇన్‌పుట్ సబ్సిడీ (రూ.కోట్లలో)
శింగనమల	5533	5322.5	7.8
బుక్కరాయసముద్రం	2930	2899.9	4.14
పుట్లూరు	1499	1365.3	1.67
గార్లదిన్నె	2577	2559.2	3.20
నార్పల	2444	2460.8	3.55
మొత్తం	14,933	14607.6	20.54

ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల సంతోషదాయకం



ఖరీఫ్‌లో ఆముదం పంటను సాగు చేసి వర్షాలు రాకపోవడంతో నష్టపోయాను. 12 ఎకరాల్లో పంటను సాగు చేయగా పెట్టిన పెట్టుబడి రాలేదు. ఈ సమయంలో ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయడం సంతోషకరం. ఏ సీజన్‌లోనైనా నష్టపోతే అదే సీజన్‌లో పరిహారం ఇవ్వడం చాలా గొప్ప కార్యక్రమం.

చెరుకూరి సుధాకర్‌నాయుడు, బాలాపురం, పుట్లూరు మండలం

కంది పంట సాగు చేసి నష్టపోయాను



2023 ఖరీఫ్‌లో కంది పంట సాగు చేశాను. పంట సాగు చేశాక బాగా పెరగడంతో దిగుబడి వస్తుందని భావించాం. కానీ వర్షాలు రాక పోవడంతో కాపు లేకుండా పోయింది. పెట్టిన పెట్టుబడి మట్టిపాలైందని బాధపడ్డాం. ఇప్పుడు జగనన్న ఇన్‌పుట్ సబ్సీడీ ఇవ్వడంతో మా పెట్టుబడి చేతికి వచ్చే అవకాశం ఏర్పడింది.

- రమాదేవి, గోపురాజుపల్లి, పుట్లూరు మండలం

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం





మాట్లాడుతున్న సమన్వయకర్తలు శంకరనారాయణ, వీరాంజనేయులు, ఆలూరు సాంబశివారెడ్డి



పాల్గొన్న వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ కన్వీనర్లు, నాయకులు

- సమన్వయకర్తలు శంకరనారాయణ, వీరాంజనేయులు

శింగనమల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పని చేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని, వైఎస్సార్ సీపీ పార్లమెంట్ సమన్వయకర్త శంకరనారాయణ, నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజినేయులు, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎస్‌ఆర్‌ఐటీలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ బూత్ లెవల్ కన్వీనర్లు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారన్నారు. బూత్ లెవల్ కన్వీనర్లు పార్టీని బూత్ స్థాయిలో తీసుకుపోవాలన్నారు. కొద్ది రోజుల్లోనే ఎన్నికల రానున్నాయని, వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. శింగనమల నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను మళ్లీ ఎగురవేద్దామన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలో మెజార్టీని తీసుకొద్దామన్నారు.

అర్హులందరికీ పథకాలు..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత పార్టీలకీతతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని వారు గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. జన్మభూమి కమిటీలు పెట్టి కేవలం టీడీపీ కార్యకర్తలకు మాత్రమే పథకాలను అందించారన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న సీఎం కావాలని, అందుకు అందరం కృషి చేద్దామన్నారు. చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో 650 ఎన్నికల హామీలు ఇచ్చి, మోసం చేశారని, ఈఎన్నికలకు తప్పుడు హామీలు ఇవ్వనున్నారని, వాటిని బూత్ లెవల్ స్థాయిలో ప్రజలకు తెలియజేయాలన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని బూత్ లెవల్ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం



బాధితుడి ఆరోగ్యంపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: పని చేస్తున్న సమయంలో గాయపడిన బేల్దారికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆర్థికసాయం అందించారు. పట్టణంలోని హరిజనవాడలో ఉంటున్న కుళ్లాయప్ప ఇటీవల పని చేస్తుండగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం బాధితుడి ఇంటికి చేరుకుని వైద్యం నిమిత్తం రూ.20 వేలు సాయమందించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కందిగోపుల మురళి, సూర్యప్రభాకర్‌బాబు తదితరులు ఉన్నారు.

టెక్నికల్ కోర్సులతో ఉద్యోగాలు పుష్కలం



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఎస్‌ఆర్‌ఐటీ కళాశాల, పాన్‌టెక్ ప్రతినిధులు

బుక్కరాయసముద్రం: ఇంజినీరింగ్ విద్యార్థులు టెక్నికల్ కోర్సులు చేయడం ద్వారా ఉద్యోగాలు పుష్కలంగా లభించే అవకాశం ఉందని పాన్‌టెక్ ఈ-లర్నింగ్ డైరెక్టర్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటర్న్‌షిప్ ప్రాజెక్టుల కోసం ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాల, పాంటెక్ (హైదరాబాద్) వారు ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాసన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా అధ్యాపకులు నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు. టెక్నికల్ కోర్సుల ద్వారా ఉద్యోగాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ ఎస్‌ఆర్‌ఐటీ కళాశాలలో టెక్నికల్ కోర్సులతో వివిధ ఉపాధి నైపుణ్యాలను మెరుగు పరచడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఐఅండ్‌పీసీ డైరెక్టర్ సాయి చైతన్య కిశోర్, టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి, చిన్నస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు



సభకు హాజరైన డ్వాక్రా మహిళలు



పామిడిలో డ్వాక్రా మహిళలకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ/వార్డు సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఖాదర్‌పేటలో 88.36 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం , ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన సముదాయాలను ఆయన ప్రారంభించారు. ఓబుళాపురంలో ఏపీ ప్రభుత్వ దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో సీజీఎఫ్ కింద రూ.48 లక్షలు, భక్తుల విరాళాలు రూ.12 లక్షలతో కలిపి మొత్తం రూ.60 లక్షలతో లక్ష్మీనరసింహస్వామి(దొడ్డ ఓబులేసు) ఆలయ కల్యాణ మంటపం నిర్మాణంతో పాటు ఆలయ గోపురంపై ప్రహరీ నిర్మాణానికి సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో హైదరాబాద్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.లక్షలతో నిర్మించిన సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అక్కడ నుంచి పామిడిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా కింద 8,169 మంది స్వయం సహాయక మహిళలకు రూ.6,44,00,000 చెక్కును అందజేశారు. అలాగే మండలవ్యాప్తంగా జగనన్న కాలనీలకు సంబంధించి 626 మంది లబ్ధిదారులకు ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, మండల ఇన్‌ఛార్జ్ జానకిరామిరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి, రూరల్ సచివాలయాల కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, సర్పంచ్‌లు కే సుశీలమ్మ, వై సూర్యనారాయణ. తలారి లక్ష్మీదేవమ్మ, నారాయణస్వామి, దొడ్డ ఓబులేసు ఆలయ కమిటీ చైర్మన్ ఓబులేసు, నక్కా ఓబులేసు, లక్ష్మీనారాయణ, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు పక్కాగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆర్‌ఓ రాంభూపాల్‌రెడ్డి

పెద్దవడుగూరు: ఎన్నికల విధులు పక్కాగా నిర్వర్తించాలని తాడిపత్రి నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటరు జాబితాలో తప్పుల సవరణకు తగిన ఆధారాలను సేకరించాలన్నారు. పకడ్బందీగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణ జరగాలని కోరారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరగడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. తహసీల్దార్ శేషారామ్‌సింగ్, ఎంఈఓ రాముడు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రి, ఎస్‌ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

యాడికి: మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని తాడిపత్రి నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి రాంభూపాల్ రెడ్డి సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమా వేశ భవనంలో సెక్టోరియల్ అధికారులతో పోలింగ్ కేంద్రాలపై సమీక్ష నిర్వ హించారు. అంతకు ముందు రాయలచెరువులో పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో ఓటు వినియోగించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. తహసీల్దార్ మోహనవల్లి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆదినారాయణ రెడ్డి, ఏపీఎం చంద్రశేఖర్, ఆర్‌ఐ ఆనందబాబు ఆచారి పాల్గొన్నారు.

రోడ్డు, డ్రైనేజీల నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న చైర్‌పర్సన్ భవాని, చిత్రంలో వీసీ నైరుతిరెడ్డి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 32వ వార్డు పరిధిలో గల ప్రశాంతినగర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, షికారీ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ డ్రైనేజీ నిర్మాణానికి బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ భవానీ, వైస్ చైర్‌పర్సన్ నైరుతి రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వైవీఆర్ ఇంటింటా తిరిగినప్పుడు స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. కౌన్సిలర్ వై.సుధాకర్, కమిషనర్ వెంకటరమణయ్య, మాజీ చైర్మన్ జింకల రామాంజనేయులు, వీరశైవలింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా క్షేత్రస్థాయిలో తనిఖీ

పుట్లూరు: మండలంలోని అరకటివేముల, కొండాపురం, కడవకల్లు తదితర గ్రామాల్లో ఓటరు జాబితాపై జిల్లా ప్రణాళిక అధికారి అశోక్‌కుమార్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఫారం-6, ఫారం-8 కింద వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు. తహసీల్దార్ మల్లికార్జున స్వామి, ఏఎస్‌ఓ విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

గుంతకల్లు: జీఆర్‌పీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జీఆర్‌పీ ఎస్పీ కే.చౌడేశ్వరీ తెలిపారు. బుధవారం స్థానిక జీఆర్‌పీ ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు జీఆర్‌పీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పలు సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. నలుగురు జీఆర్‌పీ పోలీసులు కుటుంబ సమస్యలతో బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారికి స్థాన చలనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎస్పీ వెంటనే వారిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

9న మంత్రి పెద్దిరెడ్డి రాక

తాడిపత్రి అర్బన్: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 9న తాడిపత్రికి రానున్నారు. ఫయాజ్‌బాషా ట్రస్టు చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత 2వ వార్డు కౌన్సిలర్ హీరాపురం ఫయాజ్‌బాషా ఆధ్వర్యంలో మంత్రి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదుగా పేదలకు ఉచితంగా ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తారని ఫయాజ్‌బాషా తెలిపారు.

నేడు బ్రిడ్జి, సీసీరోడ్ల ప్రారంభం

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని ఎల్‌బీ కాలనీ, విరూపాక్షేశ్వర నగర్ కాలనీల్లో నిర్మించిన బ్రిడ్జి, సీసీ రోడ్లను గురువారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్ ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు హాజరవుతారన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గుంతకల్లు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎస్‌ఎస్‌జీఎస్ డీగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గోపాల్, మహిళ సాధికారత విభాగం కార్యదర్శులు డాక్టర్ శ్రావణి, డాక్టర్ సుభాషిణి, సభ్యులు సువర్ణదేవి, రాణి, లావణ్య, సైరాభాను, పీఆర్‌ఓ బసెట్టి కృష్ణయ్య పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో ఆరోగ్యం పదిలం

పామిడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజల ఆరోగ్యం మరింత పదిలంగా ఉంటుందని సర్పంచ్ పెరమసాని చెన్నమ్మ అన్నారు. బుధవారం జీ కొట్టాల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఎద్దులపల్లి ప్రాథమిక వైద్యాధికారి వీ సుధాకర్, డాక్టర్ ఉదయార్క ఆధ్వర్యంలో వైద్యులు వెంకటరమణ, నితిన్‌కుమార్‌రెడ్డి 503 మందికి పరీక్షలు చేశారు.

సంక్షిప్త సమాచారం

వేసవిలో దాహార్తి తీర్చడం పుణ్యకార్యం

గుత్తి: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం మహా పుణ్యకార్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, బలిజ సంఘం మండలాధ్యక్షుడు బండి సత్య పేర్కొన్నారు. పట్టణంలోని గాంధీ సర్కిల్ సమీపంలో బుధవారం వైఎస్‌ఈఎస్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకుడు అరుణ్ రాయల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ చలి వేంద్రం, మజ్జిగ కేంద్రాలను ఆమె ప్రారంచారు. బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: జక్కలచెరువుకు చెందిన ఓ మహిళ అనారోగ్యంతో బుధవారం ఆత్మహత్యకు యత్నించింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రోజా కడుపునొప్పి అధికం కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన రోజా ఇంట్లోని బాత్రూం లోకి వెళ్లి విష ద్రావకం సేవించింది. గమనించిన కుటుంబసభ్యులు ఆమెను గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పోలీస్‌స్టేషన్‌కు టెన్త్ ప్రశ్నపత్రాలు

తాడిపత్రి అర్బన్: ఈనెల 18 నుంచి 30 వరకు జరిగే పదో తరగతి పరీక్షల ప్రశ్నపత్రాలు బుధవారం అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. కస్టోడియన్ అధికారి రాధాకృష్ణ, జాయింట్ కస్టోడియన్ అధికారి ఇ.ప్రసాద్ ఆధ్వర్యంలో చీఫ్, డిపార్ట్‌మెంటల్ చీఫ్‌లు ప్రశ్నపత్రాలను పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు.